# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 342 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 30-1-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

–జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:– 9705770909 సంప్రదించండి.




## ఇస్రో ప్రయోగాలకు వందనం

- వందో రాకెట్ ప్రయోగం విజయవంతం
- నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ రాకెట్-15
- హర్షాతిరేకం వ్యక్తంచేసిన ఇస్రో ఉద్యోగులు

**తిరుపతి,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఇస్రో వందో ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోటలోని షార్ నుంచి జీఎస్ఎల్వీ రాకెట్-15 నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. భారత నావిగేషన్ -మిగతా 2 లో

## మహాకుంభ మేళాలో
# భారీ విషాదం

### తొక్కిసలాటలో కనీసం 20మంది మృత్యువాత


- మౌని అమావాస్యతో భారీగా తరలివచ్చిన భక్తులు
- చీకట్లో ఎటు వెళ్లాల్లో తెలియక గందరగోళంతో ఘటన
- భారీ చెత్తడబ్బాలు కూడా కారణమంటున్న సాక్షులు
- తక్షణం స్పందించిన యూపి ప్రభుత్వం
- అంబులెన్సుల్లో హుటాహుటిన క్షతగాత్రుల తరలింపు

**ప్రయాగ్‌రాజ్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గత పక్షంరోజులుగా కోట్లాది మంది వచ్చినా..సాఫీగా సాగిన మహాకుంభమేళాలో అపశృతి చోటుచేసుకున్నది. మౌనా అమావాస్య సందర్భంగా అమృత స్నానంలో పాల్గొనేందుకు లక్షల సంఖ్యలో భక్తులు త్రివేణి -మిగతా 2 లో











## ఏపీ శకటంకి మూడో స్థానం

- మొదటి రెండు స్థానాల్లో యూపీ, త్రిపుర శకటాలు


**(నీలగిరి ఎక్స్‌ప్రెస్) -న్యూఢిల్లీ**
76వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఏటికొప్పాక బొమ్మలు- పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలతో కూడిన ఆంధ్రప్రదేశ్ శకటం మూడో స్థానంలో నిలిచింది. మొదటి రెండు స్థానాల్లో ఉత్తరప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలకు చెందిన శకటాలు నిలిచాయి. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రి శాఖ గణతంత్ర దినోత్సవ -మిగతా 2 లో



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 30న స్పీకర్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం

**న్యూఢిల్లీ,**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష సమావేశం ఈ నెల 30న జరగనుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. -మిగతా 2 లో




## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

- ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం
- ఉత్తర్వులు విడుదల

**హైదరాబాద్**
రాష్ట్రంలో పదోతరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత -మిగతా 2 లో

## దేశానికే ఆదర్శంగా నిలిచిన
# తెలంగాణ

- సమగ్ర కులగణనపై ఇంటింటి సమగ్ర సర్వే సక్సెస్
- రెండ్రోజుల్లో ముసాయిదా నివేదిక
- ఫిబ్రవరి 2న క్యాబినెట్ సబ్ కమిటీకి అందజేత
- అధికారులు, ఉద్యోగులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సమగ్ర కులగణనపై రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమగ్ర కులగణనపై సీఎం సమీక్షా సమావేశం -మిగతా 2 లో



## రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం
# అప్రమత్తంగా ఉండాలి

- రేషన్ కార్డుల కోసం జిహెచ్ఎంసి పరిధిలో ఆంధ్రప్రదేశ్ పౌరుల దరఖాస్తు
- ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు రేషన్ కార్డుల జారీ పై ఖచ్చితమైన మార్గదర్శకాలు ఇవ్వాలి
- స్థానికేతరులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తే మరో ప్రజా ఉద్యమం తప్పదు
- ప్రభుత్వానికి సామాజిక కార్యకర్త నరేష్ దండు సూచన





**హైదరాబాద్, జనవరి 29 9(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల మంజూరులో స్థానికులకు అన్యాయం జరుగుతున్నదని సామాజికవేత్త నరేష్ దండు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలోనే కాకుండా, ఇతర జిల్లాల్లోనూ ఆంధ్రప్రదేశ్ పౌరులు రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడం, -మిగతా 2 లో




## మోగిన ఎన్నికల నగారా

- పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్.. 27న ఎన్నికలు

**హైదరాబాద్,**
తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు. -మిగతా 2 లో

# మహాకుంభ మేళాలో భారీ విషాదం

(మొదటి తరువాయి)

సంగమంకు చేరుకున్న వేళ తొక్కిసలాట చోటు చేసుకుంది. బుధవారం ఇవాళ తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో 20మంది మృతిచెందారని ప్రాథమిక సమచారం. మరో 50 మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని స్వరూపరాణి ఆస్పత్రికి మృతదేహాలను తరలించారు. అక్కడ పోస్టు మార్టం నిర్వహించిన తరవాత మృతదేహాలను బంధువుకలు అప్పగించనున్నారు. తొక్కిసలాట వల్ల 13 అకాడాలు అమృత స్నానం రద్దు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాళ్లు ప్రకటన జారీ చేశారు. త్రివేణి సంగమంలో తొక్కిసలాట జరిగిన ప్రదేశానికి ఉదయం సుమారు 70 అంబులెన్సులు చేరుకున్నాయి. దాదాపు మూడు గంటల పాటు తరలింపు పక్రియ జరిగింది. అమావాస్య రోజున స్నానం చేయాలన్న ఉద్దేశంతో.. కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. అధికారులు అంచనా ప్రకారం.. ఇప్పటికే 5 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ పరిసరాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సాయంత్రం వరకు ఆ సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.మౌని అమావాస్య కారణంగా నెలకొన్న రద్దీతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అనేకమంది గాయపడ్డారు. ఆ భయానక క్షణాలను కొంతమంది ప్రత్యక్ష సాక్షులు మీడియాతో పంచుకున్నారు. విపరీతమైన రద్దీ వల్ల ఎటు వెళ్లాలో తెలియక గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు. చీకట్లో కన్పించని చెత్త బుట్టలు కాళ్లకు తగలడంతో చాలామంది కింద పడిపోయారని పేర్కొన్నారు. 'తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మౌని అమావాస్య నేపథ్యంలో త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేసేందుకు ఒక్కసారిగా భక్తులు బయల్దేరారు. తలపై పెద్దపెద్ద లగేజీలతో భక్తులు తరలివచ్చారు. అయితే, ఎటునుంచి వెళ్లాలి.. ఎక్కడ స్నానమాచరించాలన్న దానిపై ఎవరికీ అవగాహన లేదు. పైగా.. యాత్రికుల కోసం ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ఇనుప చెత్త డబ్బాలను ఏర్పాటుచేశారు. చిమ్మచీకట్లో అవి ఎవరికీ కన్పించలేదు. దీంతో వాటికి తగిలి చాలామంది కింద పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది' అని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. చెత్త డబ్బా తగిలి తాను కూడా కింద పడిపోయాయని, ఎలాగోలా అక్కడినుంచి కుటుంబంతో బయటపడ్డానని చెప్పారు. వేరే భక్తులను కాపాడే క్రమంలో స్వల్పంగా గాయపడినట్లు వివరించారు. మరో ప్రత్యక్ష సాక్షి మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతం నుంచి బయటకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. దానివల్లే పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. చాలామంది మా కళ్ల ముందే కింద పడిపోయారని తెలిపారు. త్రివేణి సంగమానికి కిలోమీటరు దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భక్తులంతా సంగమం ప్రధాన ఘాట్ వద్దే స్నానాలు చేసేందుకు యత్నించగా ఆ మార్గంలోని బారికేడ్లు విరిగి తొక్కిసలాట చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే, మృతుల సంఖ్యపై యూపీ సర్కారు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం. తొక్కిసలాట ఘటనతో త్రివేణి సంగమం వద్ద కొంతసేపు పుణ్య స్నానాలను నిలిపివేశారు. పరిస్థితి అదుపులోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని భక్తులు పెద్దఎత్తున ప్రయాగ్‌రాజ్ కు చేరుకున్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు దాదాపు 3 కోట్ల మంది పుణ్య స్నానమాచరించినట్లు అధికారులు తెలిపారు. 12 పూర్ణ కుంభమేళాలతో సమానమైన మహా కుంభమేళాను 144 ఏళ్లకోసారి నిర్వహిస్తారు. అందుకే ఈసారి భక్తుల తాకిడి విపరీతంగా ఉంది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు కొనసాగనుంది. ఇప్పటివరకు 20 కోట్ల మందికి పైగా భక్తులు కుంభమేళాను దర్శించుకొని పుణ్య స్నానాలు ఆచరించారు.

# ఇస్రో ప్రయోగాలకు వందనం

(మొదటి తరువాయి)

వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగనతల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది. భారత్ తన మొదటి పెద్ద ఉపగ్రహాన్ని 1970, ఆగస్టు 10న శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇస్రో 99 ప్రయోగాలు చేయడానికి 46 ఏండ్ల సుదీర్ఘ కాలం పట్టింది. ఇప్పటివరకు ఇస్రో సాధించిన ప్రగతి వెనుక పలు తరాల శాస్త్రవేత్తల కృషి ఉన్నదని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం సంచాలకులు రాజరాజన్ మంగళవారం మీడియాకు తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిని సాధించింది. ఇస్రో తన వందో ప్రయోగాన్ని బుధవారం ఉదయం ప్రయోగించింది. శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6-23 గంటలకు రాకెట్‌ని ప్రయోగించింది. రెండవ లాంఛ్ ప్యాడ్ నుంచి రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. ఇస్రో అభివృద్ధి చేసిన నావిగేషన్ ఉపగ్రహాన్ని రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఆర్బిట్‌లో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇస్రోకి ఇది వందవ రాకెట్ ప్రయోగం. కాగా డాక్టర్ నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక ఇది మొదటి ప్రయోగం. కాగా ఈ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఏడాది ఆరంభంలోనే నింగిలో రెండు ఉపగ్రహాలని డాకింగ్ ద్వారా రెండు కలిపి ఇస్రో సత్తా చాటింది. ఈ ఏడాది మరో రెండు డాకింగ్ ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపనుంది. అతిత్వరలో అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం బుధవారం ఉదయం సరిగ్గా 6.23 గంటలకు ఈ-15 రాకెట్‌ని ప్రయోగించారు. రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగిలోకి దూసుకుపోయింది. భూమికి 36 వేల కి.మీ ఎత్తున ఉఃక్ష ఆర్బిట్‌లోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు, ఉద్యోగుల్లో ఆనందం వెల్లివెరిసింది. భారత భూభాగంపై సముద్ర తీరానికి 1500 కి.మీ మేర మెరుగైన నావిగేషన్ సిస్టం అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యం. అమెరికా తరహాలో జీపిఎస్, వ్యవసాయం, అత్యవసర సేవలు, విమానాల రవాణా, మొబైల్ లొకేషన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచ దేశాలకు మన దేశకీర్తిని ఇస్రో మరోసారి చాటింది. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వీ.నారాయణన్ మాట్లాడుతూ.. ప్రయోగం జరిగిన 19 నిమిషాల 10 సెకండ్ల రాకెట్ ప్రయాణం తరువాత ఉపగ్రహం కక్షలోకి చేరుకుందన్నారు. ఉపగ్రహం 10 ఏళ్ళ పాటు అంతరిక్షం నుంచి నావిగేషన్ సేవలు అందిస్తుందని, ఈ ప్రయోగ విజయం భారత దేశానికి ముఖ్యమైన మైలు రాయి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది ఇస్రో ప్రయోగించిన వందవ రాకెట్ కావడంతో ప్రత్యేకత సంతరించుకుందని.. ఇస్రో విశిష్ట ప్రయోగాల అభివృద్ధిలో సతీష్ ధావన్, ఏపీజే అబ్దుల్ కలామ్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఇస్రో ఇప్పటి వరకు తన 100 ప్రయోగాల ద్వారా 548 శాటిలైట్‌లను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టిందని డాక్టర్ వీ.నారాయణన్ పేర్కొన్నారు.

## రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలి

(మొదటి తరువాయి)



అధికారుల నిర్ద్వందంగా వాటిని స్వీకరించడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. ఇది తెలంగాణ పౌరులకు చెందాల్సిన నిత్యావసర రేషన్ వాటా, ఆర్థిక ప్రయోజనాలు, ప్రభుత్వ పథకాలు నాన్ లోకల్స్‌కు వెళ్ళే ప్రమాదముందని, రేషన్ కార్డు పొందిన తర్వాత వారు లోకల్స్ గా మారి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించగలరని నరేష్ దండు ఆందోళన వ్యక్తం చేశారు.

"ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసి, రక్తం చిందించి సాధించిన రాష్ట్రంలో, ఇప్పుడు ఇతర రాష్ట్రాల వారికి ప్రభుత్వం బహుమతులివ్వాల్సిన అవసరం ఏమొచ్చిందని" ఆయన ప్రశ్నించారు. రేషన్ కార్డుల వెరిఫికేషన్ బాధ్యతను కింది స్థాయి అధికారులకు అప్పగించకుండా, జిల్లా స్థాయి అధికారుల చేతిలో పెట్టాలని, ప్రతి జిల్లాలో స్థానికుల హక్కులను పరిరక్షించేలా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని నరేష్ దండు సూచించారు.

"ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిందే ఇదే జరిగేందుకు కాదని, రేషన్ కార్డుల మంజూరులో తెలంగాణ వాసులకు ప్రాధాన్యత ఇవ్వకపోతే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన దాంట్లో అర్థం ఏముంది?" అని నరేష్ దండు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే అప్రమత్తమై, స్థానికేతరులకు రేషన్ కార్డుల మంజూరు అంశంపై సమగ్ర విచారణ జరిపి, వీరి కోసం ప్రత్యేక గుర్తింపు కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టి, తెలంగాణ వాసులకు న్యాయం జరిగేలా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని నరేష్ దండు కోరారు.

## ఏపీ శకటంకి మూడో స్థానం



(మొదటి తరువాయి)

పరేడ్-2025లోని అత్యుత్తమ కవాతు దళాల, శకటాల ఫలితాలను వెల్లడించింది. త్రివిధ దళాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్-సీఏపీఎఫ్), ఇతర అనుబంధ బలగాలకు చెందిన కవాతు దళాలతోపాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల(యూటీ), కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్‌మెంట్‌ల శకటాల ప్రదర్శనను అంచనా వేసేందుకు న్యాయనిర్ణేతలతో కూడిన మూడు ప్యానల్స్‌ను రక్షణ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. ఆయా ప్యానల్స్ అందజేసిన ఫలితాలను రక్షణ శాఖ విడుదల చేసింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కేటగిరీలో అగ్రగామి శకటాలు 1. ఉత్తరప్రదేశ్ (మహాకుంభ్ 2025 -స్వర్ణిమ్ భారత్ : విరాసత్ అవుర్ వికాస్) 2. త్రిపుర (ఇటర్నల్ రివరెన్స్ : త్రిపురలో 14 దేవీ దేవతల ఆరాధన- ఖర్చీ పూజ) 3. ఆంధ్రప్రదేశ్ (ఏటికొప్పాక బొమ్మలు - పర్యావరణ అనుకూల చెక్క బొమ్మలు) సర్వీసెస్ కేటగిరీలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ - జమ్మూ, కాశ్మీర్ రైఫిల్స్ కంటింజెంట్, సీఏపీఎఫ్, ఇతర సహాయక బలగాలలో అత్యుత్తమ మార్చింగ్ కంటింజెంట్ %-% ఢిల్లీ పోలీస్ మార్చింగ్ కంటింజెంట్ నిలిచాయి.

## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత సమావేశాలు 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు జరుగుతాయి. ఈ మేరకు పార్లమెంటరీ బులిటెన్ విడుదలైంది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడతారు. అదేరోజు ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు ఈ నెల 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు అన్ని పార్టీలూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని, ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపిలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతోపాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈసారి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బ్జడెట్‌ను ప్రవేశపెడతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార పక్షమే పార్లమెంట్‌ను స్తంభింపజేస్తూ? మంత్రి సుద్దులు చెబుతున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

## టెన్త్ విద్యార్థులకు స్నాక్స్

(మొదటి తరువాయి)

పాఠశాలతోపాటు మోడల్ స్కూళ్లలో చదివే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మార్చి 20 వరకు 38 రోజులపాటు విద్యార్థులకు స్నాక్స్ అందిస్తామని తెలిపారు. ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున చెల్లిస్తామని పేర్కొన్నారు. ఉడకబెట్టిన పెసర్లు, పల్లి బెల్లం, మిల్లెట్ బిస్కిట్లు, ఉడకబెట్టిన బొబ్బర్లు, ఉల్లిగడ్డ పకోడి, ఉడకబెట్టిన శనగలు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు, జిల్లా విద్యాశాఖ అధికారులు (డీఈవో) తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

(మొదటి తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహిం చిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భం గా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కులగణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగ పడుతుందని సీఎం చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి చిత్తశు ద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వ ం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందనీ, ఒకట్రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దాదాపు 96 శాతానికిపైగా కుటుంబాల వివరాల డేటా ఎంట్రీని పూర్తి చేసినట్టు తెలిపారు. కొన్ని చోట్ల కుటుంబా లు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీలోగా క్యాబినెట్ సబ్ కమిటీకి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6న రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయిం ది. ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా యజ్ఞంలో ఎన్యుమ రేటర్లు, సూపర్‌వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేట ర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలో ని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించిది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోగిన ఎన్నికల నగారా

(మొదటి తరువాయి)

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. వరంగల్, ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్-నిజామాబాద్, ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ -నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈ జిల్లాల్లో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. మెదక్ -నిజామాబాద్- ఆదిలాబాద్ - కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) కొనసాగుతున్నారు. మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగుతున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. ఎన్నికల షెడ్యూల్ ఇలా ఉంది. నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి 3న వెలుబనుండగా, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేదీ ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. పోలింగ్ ఫిబ్రవరి 27 (ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు) జరుగుతాయి. ఓట్లను మార్చి 3వ తేదీని లెక్కించి విజేతలను ప్రకటిస్తారు.

## తెలుగు పంచాంగం 30 /1/2025,గురువారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:48
సూర్యాస్తమయం: సాయంత్రం 6:08
తిథి:
అమావాస్య (ముగింపు)
ప్రారంభం: జనవరి 29 ఉదయం 4:45
ముగింపు: జనవరి 30 ఉదయం 7:20
శుక్ల పక్ష ప్రతిపద
ప్రారంభం: జనవరి 30 ఉదయం 7:20
ముగింపు: జనవరి 31 ఉదయం 10:05
నక్షత్రం:
స్వాతి
ప్రారంభం: జనవరి 29 ఉదయం 7:45
ముగింపు: జనవరి 30 ఉదయం 10:05
విశాఖ
ప్రారంభం: జనవరి 30 ఉదయం 10:05
ముగింపు: జనవరి 31 మధ్యాహ్నం 12:20
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 12:30 నుండి 2:10 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: మధ్యాహ్నం 1:42 నుండి 3:05 వరకు
యమగండం: ఉదయం 8:10 నుండి 9:33 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 10:50 నుండి 11:35 వరకు
సాయంత్రం 3:00 నుండి 3:45 వరకు
వర్జ్యం: రాత్రి 10:50 నుండి 12:30 వరకు
పండితుల సూచన:
గురువారం విశిష్టమైన రోజు కావడంతో గురు గ్రహాన్ని ప్రసన్నం చేసుకోవడానికి ధ్యానం, పూజ, దానం చేయడం శ్రేయస్సును అందిస్తుంది.

# బీజేపీ జెండా-పేద ప్రజలకు అండ

**-రాజ్యసభ సభ్యులు ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్**
**-చేవెళ్ల లో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య**



**చేవెళ్ల, జనవరి 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చేవెళ్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు ఎంపీ డాక్టర్ కే. లక్ష్మణ్ పాల్గొని,జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్ మర్రి శశిధర్ రెడ్డి,సెవెళ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ బీజేపీ, కార్యకర్తల గుండెల్లో సిద్ధాంతాన్ని నిత్యం ప్రేరేపిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. బీజేపీ జెండా యువతకు,మహిళలకు,రైతులను,అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేసారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్,కాంగ్రెస్ కు తెలంగాణాలో స్థానం లేదని,ఆ రెండు పార్టీలు ఒకటేనని ప్రజలకు పూర్తి అవగాహన అయిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించబోతుందని అదేవిదంగా 2029 లో తెలంగాణా లో బీజేపీ అధికారం లోకి రాబోతుందని కార్యకర్తలకు ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్,రవి నాయక్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆమనగల్ లో నిరసన

**ఆమనగల్లు, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో, ఆమనగల్ బార్ కౌన్సిలర్ అసోసియేషన్ మరియు కల్వకుర్తి తెలంగాణ జేఏసీ సంయుక్తంగా నేడు ఆమనగల్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆయనను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. గద్దరన్న పై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సభవుగావని, పీడిత తాడిత ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమాలు చేసిన గద్దరన్న పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని పలువురు అన్నారు. తెలంగాణలో తన పాటలతో ప్రజా యుద్ధ నౌకగా నిలిచిన గద్దరన్న పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అనుచితమని, మత భావజాలంతో పాలిస్తున్న పరిపాలనపై మండిపడ్డారు. రాజ్యాంగ విలువలతో రాజ్యాంగానికి లోబడి ఉద్యమాలు చేస్తున్న ఉద్యమకారులను అరెస్టులతో భయపెట్టి, ఇలాంటి ప్రజల పక్షాన పోరాటం చేసిన గద్దరన్న పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి



తీసుకొని క్షమాపణ చెప్పే వరకు గద్దరన్న అభిమానులు పోరాడుతూనే ఉంటారని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గద్దరన్న విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ శర్మ, బార్ అసోసియేషన్ కౌన్సిలర్ అధ్యక్షులు మల్లెపల్లి జగన్, మాజీ అధ్యక్షులు ఇజ్రాయిల్, శివలింగం, ఆమనగల్ జేఏసీ పూలే అంబేద్కర్ సంఘ అధ్యక్షులు సుధాకర్, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు రజితక్క, సాత్రి నర్సింహా, కేశమల్ల, బిక్షపతి, జక్కగోపాల్, కొట్టే గారి శేఖర్, గార్లపాటి శీను, న్యాయవాది శేఖర్, ఎగిరిశెట్టి సత్యం, కే యాదయ్య, పి శంకర్, కే పుల్లయ్య, ఏ యాదయ్య, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లేడు చౌదరిగూడ మండల నూతన అధ్యక్షులుగా ఎదిర రాజు



**చౌదరి గూడెం, జనవరి 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ జిల్లెడు చౌదరి గూడెం మండల అధ్యక్షులుగా ఎదుర రాజు ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎదిర రాజు ఎన్నికైనట్లు భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో బూత్ కమిటీ అధ్యక్షులు, క్రియాశీల సభ్యుల అభిప్రాయం ప్రకారం అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగిందని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లెడు చౌదరి గూడెం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడు ఎదిర రాజు మాట్లాడుతూ తనకు అధ్యక్ష పదవి రావడానికి తోడ్పాటును అందించిన ఉమ్మడి పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అందే బాబయ్యలకు, బూత్ కమిటీ అధ్యక్షులకు, క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తనకున్న ఏకైక లక్ష్యం జిల్లెడు చౌదరి గూడెం మండలంలోని అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలలో సర్పంచ్ ఎంపీటీసీ నన్ను గెలిపించి, జడ్పిటిసి స్థానం కూడా భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకున్న విధంగా వ్యూహ రచనలు చేసి భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలు అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

### వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించిన తుమ్మల నాగేశ్వరరావు

**కొత్తపేట్, జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కొత్తపేట్ కూరగాయల మార్కెట్ లో జరిగిన సభలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంలో, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పందుల వెంకటేష్ వేదికపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సన్మానించారు.

# భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీలు డాక్టర్ లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల, జనవరి 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని చేవెళ్ల నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ మహెూత్సవానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా చేయడమే బిజెపి లక్ష్యమని, ఎలాంటి అవినీతి అక్రమాలు లేని ఒకే ఒక్క పార్టీ బిజెపి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను సంవత్సర కాలం గడుస్తున్నా అమలుపరచకుండా కాలయాపన చేస్తున్నాయని, వాటిపై భారతీయ జనతా పార్టీ ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటుందని



హెచ్చరించారు. అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని, బూత్ స్థాయి నుండి పార్టీని మరింత పటిష్టంగా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులకు మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో చేవెళ్ల పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా ప్రణాళికను రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్, శ్రీ వర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండాల శివాలయంలో మౌని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు

**వెల్దండ, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండలంలోని గుండాల గ్రామంలో ప్రసిద్ధిగాంచిన అతి పురాతన శివాలయమునైన శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మౌని అమావాస్య సందర్భంలో ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వామివారికి తైలాభిషేకం మరియు అన్నాభిషేకం నిర్వహించారు. అనేక ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు కోనేరు స్నానం ఆచరించి ఈ పూజా కార్యక్రమాల్లో



పాల్గొన్నారు. పురాణాల ప్రకారం, ఈ అమావాస్య రోజున నువ్వుల నూనెతో తైలాభిషేకం చేస్తే గ్రహదోషాలు తొలగిపోతాయని, అలాగే అన్నాభిషేకం చేస్తే జీవితంలో అన్న సమృద్ధి కలుగుతుందని విశ్వసిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో విశ్వాసంతో పాల్గొన్న భక్తులు స్వామివారి కృపకు పాత్రులయ్యారు. దేవాలయ అర్చకులు, సిబ్బంది మరియు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.

# శుక్రవారం మొగిలిగిద్ద గ్రామానికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-మొగిలిగిద్ద పాఠశాల ప్రారంభించి 150 సం. పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం పర్యటన
-దాదాపు పదివేల మందితో సభ నిర్వహణ- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
-ప్రభుత్వ జూనియర్ కళాశాల పునర్ నిర్మించడం పెద్ద సాహసోపేతమైన నిర్ణయం
-ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్మశాన వాటిక దగ్గర నిర్మించడం అనాలోచిత నిర్ణయం
-గద్దర్ ఏనాడు పదవులు ఆశించిన వ్యక్తి కాదు – ఎమ్మెల్యే
-ఆయన ఆటపాట ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన ప్రజా వీరుడు
-పద్మభూషణ్ అవార్డుకు ఆయన అన్ని రకాలుగా అర్హుడు



**షాద్ నగర్, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న విద్యా వారోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం రాకపూర్వమే బ్రిటిష్ కాలం నాటి పురాతనమైన ప్రభుత్వ పాఠశాల మొగిలిగిద్ద ఉన్నత పాఠశాల ఈ పాఠశాలలో చదివిన ఎందరో మహానుభావులు పెద్ద పెద్ద పదవులు చేపట్టి ఆ పాఠశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారు.ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు బూర్గుల రామకృష్ణారావు ఆయన ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలు అందించారు అలాగే అన్నారం గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ గా పనిచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎమ్మెల్యేలు,డాక్టర్లు,లాయర్లు, ఇంజనీర్లు గా తయారుచేసిన మొగిలిగిద్ద పాఠశాల 150 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రొఫెసర్ హరిగోపాల్ సారథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సారధ్యంలో మొగిలిగిద్ద విద్య వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విద్యా వారోత్సవాల్లో భాగంగా ఈనెల శుక్రవారం ముఖ్యమంత్రి పాల్గొననున్నారని ఈ పర్యటన సందర్భంగా మొగిలిగిద్ద గ్రామంలో సభ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు,పలువురు విద్యావేత్తలతో సహ దాదాపు పదివేల మందితో సభ నిర్వహించనున్నారని తెలిపారు. విద్యకు ప్రాముఖ్యతనిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లతోపాటు రాష్ట్రంలోని ఆయా పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించారని అన్నారు. మొగిలిగిద్ద పాఠశాల నుద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతోందని. ఈ పాఠశాలను బాగు చేయాలన్న సంకల్పంతో నా సొంత నిధులు వెచ్చించి ప్రహరీ గోడ, మూత్రశాలతో పాటు పాఠశాలకు సంబంధించిన కొంత సామాగ్రిని సమకూర్చడం జరిగిందని. అందుకే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ రెడ్డిని ఈ స్కూల్ కు ఆహ్వానించి ఇక్కడ ఉన్న సమస్యను వివరించడం జరిగిందని అన్నారు. నేను చదువు విలువ తెలిసిన వ్యక్తిని కాబట్టి శిథిలావస్థలో ఉన్న షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను దాతల సహాయంతో పునర్నిర్మించడం నాకెంతో సంతోషాన్నిచ్చిందని ఇది ఒక పెద్ద సాహసోపేతమైన నిర్ణయమని ఈ మహా యజ్ఞంలో ఎంతోమంది దాతలు పాలుపంచుకుంటున్నారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్మశాన వాటి దగ్గర నిర్మించడం పెద్ద అనాలోచిత నిర్ణయం అక్కడ భవనాన్ని చూస్తుంటే లోతట్టు ప్రాంతంలో కట్టిన భవనంలా కనిపిస్తోంది. ఒక భవనాన్ని ఎలా నిర్మించాలో ఎక్కడ నిర్మించాలో తెలియకపోతే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నేను కూడా విద్య, వైద్యం,నిరుద్యోగం, విశాలపైనే నా మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.ఇక్కడి ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా మైక్రోసాఫ్ట్ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ పద్మభూషణ్ అవార్డు విషయంలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమాధానమిస్తూ బండి సంజయ్ తొండి సంజయ్ అని ఉమ్మడి రాష్ట్రంలో గద్దర్ పీడిత వర్గాల తరపున బడుగు బలహీన వర్గాల తరపున పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని కొనియాడారు. ఆయన ఆటపాట ద్వారా సమాజాన్ని చైతన్యపరిచి మేల్కొల్పిన ప్రజా వీరుడు అని అన్నారు గద్దర్ ఏనాడూ పదవులను ఆశించిన వ్యక్తి కాదు ప్రజా సమస్యలపై ప్రశ్నించిన వ్యక్తి ఆయన ఏ పార్టీకి సంబంధం లేని వ్యక్తి ఆయన ప్రజల మనిషి పద్మభూషణ్ అవార్డుకు ఆయన అన్ని రకాలుగా అర్హుడు అని అన్నారు.

## మాడుగుల మండలంలో బిటి రోడ్డు మరమ్మతులకు నిధుల మంజూరు

### ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన మాడుగుల మండల నాయకులు



**మాడుగుల, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండల పరిధిలోని అందుగుల గ్రామం బొరగుండు నుండి అందుగుల గ్రామానికి, కుబ్య తండా పల్లే తండ నుండి అందుగుల గ్రామానికి బిటి రోడ్డు మరమ్మతులకు మూడు కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా, మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భట్టు కిషన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గౌరవరం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, శాసన సభ్యుడు కసిరెడ్డి నారాయణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకుని, వారికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పుల శేఖర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, కాంగ్రెస్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రమేష్, చందర్ నాయక్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో మచ్చల జింక మృతి



**ంకడ్తాల్, జనవరి 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వీది కుక్కల దాడిలో మచ్చల జింక మృతి చెందిన ఘటన కడ్తాల్ మండలం పరిధిలో ఉన్న పిరమిడ్ ధ్యాన కేంద్రం సమీపంలో ఉన్న అడవిలో బుధవారం చోటు చేసుకున్నది. ఫారెస్ట్ అధికారుల కథనం మేరకు.. అడవిలో కొంత కాలంగా జింకలు, అడవి పందులు, నెమళ్ల సంఖ్య బాగా పెరిగింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం మచ్చల జింక అటవీ ప్రాం తంలో తిరుగుతుండగా పిరమిడ్ అడవి ఆవరణలో ఉన్న ఊర కుక్కలు గమనించి మూకుమ్మడిగా దాడి చేయడంతో జింక మృతి చెందింది. అనంతరం మృతి చెందింది జింకను కడ్తాల్ మండల పశువైద్యాధికారి భాను నాయక్ అధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ వీధి కుక్కలు జింకను మెడ, కడుపు, వివిధ భాగాలపై దాడి చేయడంతో ఊపిరాడక మృతిచెనట్లు డాక్టర్ భాను నాయక్ తెలిపారు.

## పంజుగుల గ్రామంలో మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల ట్రస్ట్



**కల్వకుర్తి, జనవరి 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ళ ఆంజనేయులు అనారోగ్యంతో మరణించారు. మృతుడు ఆంజనేయులు గురించి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేష్, పంజుగుల గ్రామ దారమోని గణేష్ సహకారంతో హలియమ్మ కుటుంబానికి బియ్యం మరియు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, ఇప్ప సాయిబాబు, సత్యం, కృష్ణయ్య, పాలేపు రాజేష్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల హాస్టల్లో ప్రమాదం, విద్యార్థి నందినికి గాయాలు

**అచ్చంపేట, జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ పరిధిలోని ఎస్సీ బాలికల కాలేజీ హాస్టల్లో ఇనుప పైపు పడి నందిని అనే విద్యార్థి తలపై తీవ్ర గాయాలు పొందారు. గమనించిన సిబ్బంది వెంటనే ఆమెను అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి 15 కుట్లు వేసి, సిటీ స్కానింగ్ కొరకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హాస్టల్ వార్డెన్ ఎల్లమ్మ, విద్యార్థి తల్లిదండ్రులకు చరవాని ద్వారా సమాచారం అందించారు.

## బాదిత కుటుంబాలకు 15000 రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎర్రోళ్ల రాఘవేందర్



**కడ్తాల్, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, వారి శ్రేయస్సు కోసం ఆర్థిక సహాయం అందించారు. రోడ్డు ప్రమాదానికి గురైన క్యామశివ కేశని మహేష్ ముదిరాజ్ మరియు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వరికుప్పల దీపికను వారి స్వగృహాల్లో పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ, వారికి ఏ ఆపద వచ్చినా మేముంటామని భరోసా కల్పించారు. వారి కుటుంబానికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 15000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడ బాల్ రాజ్ ముదిరాజ్, మూడ అశోక్ ముదిరాజ్, కందికంటి శివ గౌడ్, రావుల కుమార్ గౌడ్, మూడ యాదగిరి, ఇప్పల వెంకటేష్, డేరంగుల నాగార్జున, డేరంగుల శేఖర్, డేరంగుల జంగయ్య, కావలి కుమార్, చెన్న మోని కృష్ణ ముదిరాజ్, కాంటేకార్ వెంకటేష్, గండికోట శేఖర్, వరికుప్పల మహేష్, క్యామ మహేష్, ఎండీ షాకీర్, యువకులు, నాయకులు, మహిళలు మరియు పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం నరసింహుల పేట నూతన మండల కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మండల కమిటీలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్ స్వామి జిల్లా అధ్యక్షులు బండారి వెంకటరమణ అధ్యక్షతన నరసింహుల పేట మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా అధ్యక్షులు బండి రమేష్. ప్రధాన కార్యదర్శిగా దుండిగని రామన్న. ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గోదే వీరన్న, తోట లాలయ్య.వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

## పోల్కంపల్లి ఎస్సీ బాలుర వసతి గృహం పై అధికారుల నిర్లక్ష్యం




**వంగూరు, జనవరి 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ఎస్సీ బాలుర వసతి గృహంలో పరిస్థితులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. హాస్టల్ వార్డెన్ పాండు నాయక్ తీరుపై విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్లో వసతులు సరిగ్గా లేవు, మరుగుదొడ్ల శుభ్రత లోపించడం, మరియు వంద మంది విద్యార్థులకు కేవలం నాలుగు కేజీల చికెన్ సరిపెట్టడం వంటి ఘటనలు కనిపిస్తున్నాయి. వార్డెన్ పాండు నాయక్ ఇష్టం వచ్చినప్పుడు హాస్టల్ కి వచ్చిపోతూ, రాజకీయాల్లో చలామణి అవుతూ విద్యార్థులను పట్టించుకోవడం లేదు అనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల విద్య కోసం పలు ప్రణాళికలను అమలు పరుస్తున్నా, స్థానిక హాస్టల్ వ్యవస్థలో లాగ్ చూస్తున్నామని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకు ట్యూషన్ సదుపాయం కూడా లేకపోవడం బాధాకరం అని తల్లిదండ్రులు వాపోయారు.
విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు పాండు నాయక్ పైన తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల శ్రేయస్సు కోసం నూతన మార్గదర్శకాలు రూపొందించాలని కోరుతున్నారు.

## కడ్తాల్లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**కడ్తాల్, జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులు విడుదల కావడంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.

# వ్యవసాయ యోగ్యం కానీ భూములను వెంటనే ఆన్లైన్ లో నిక్షిప్తం చేసి ఫ్రిజ్ చేయాలి

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి, జనవరి 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రైతు భరోసా సర్వే సందర్భంగా వనపర్తి జిల్లాలో గుర్తించిన వ్యవసాయేతర భూమిని ఆన్లైన్ లో నిక్షిప్తం చేసి ఫ్రీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తహాశీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులతో వెబ్ కాందరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ప్రభుత్వం ద్వారా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జామచేసే ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన ప్రతి రైతుకూ రైతు భరోసా అందేవిధంగా చూడాలన్నారు. రైతు భూమిలోని కొంత భాగం వ్యవసాయం చేస్తూ మరికొంత భాగం వ్యవసాయేతర భూమిగా మార్చిన వాటిని విడదీసి వ్యవసాయ యోగ్యం ఉన్న భూమికి రైతు భరోసా పడాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఎంత భూమి వ్యవసాయేతర భూమి ఉందో దానిని మాత్రమే ఆన్లైన్ లో ఫ్రీజ్ చేయాల్సి ఉంటుందని వివరించారు. తహాశీల్దార్లు, వ్యవసాయ అధికారులు కూర్చొని సమన్వయంతో ఫ్రీజింగ్ ప్రక్రియ సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా రేషన్ కార్డుల విషయంలో ఏదైతే కొత్త దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయో వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులైన జాబితాను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, తహసిల్దార్ మదన్ మోహన్, అందరూ తహాశీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.


# గ్రీన్ ఫీల్ రోడ్ వివాదం పై జాయింట్ కలెక్టర్ కు రైతుల డిమాండ్లు




**ఆమనగల్, జనవరి 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆమనగల్ మున్సిపాలిటీ కార్యాలయానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్, భూసేకరణ అధికారి బివి రాజుకు గ్రీన్ ఫీల్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులు తమ డిమాండ్లను వినిపించారు. రైతులు తమ భూములు వారసత్వంగా రావడం జరిగింది కనుక, రెవెన్యూ అధికారులు భూములను సక్రమంగా పంచిన తర్వాతనే భూసేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్నందున, రైతులకు గవర్నమెంట్ నుండి రెండు కోట్ల రూపాయల పరిహారం ఇవ్వాలని, ఇంటిలో ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. అలాగే, ఫ్యూచర్ సిటీలో 100 గజాల ప్లాట్ ఇవ్వాలని, మూడు పంటలు పండే భూములకు భూమి పైన భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్ రోడ్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్నందున, ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారిని రద్దు చేయాలని రైతులు కోరారు. రంగారెడ్డి జిల్లాలో భూ సర్వే చేపట్టిన ప్రతిసారి రైతుల నుండి భారీ వ్యతిరేకత రావడం, మరియు రైతులు తమ భూములను వదులుకోవడం ప్రసక్తే లేదని గట్టిగా చెప్పడం వల్ల సర్వేకు ఆటంకం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో సాకిబండతంట, మాలేపల్లి గ్రామాలకు చెందిన రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు. పాల్గొన్న రైతులు జయపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజు రెడ్డి, యాదిరెడ్డి, పాండు, రాజేందర్, రమేష్, రవి రాథోడ్, బోడ్యి తదితరులు ఉన్నారు.

# శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి, జనవరి 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** శక్తిపీఠాలలో ఒక్కటైనా అలంపూర్ జోగులాంబ అమ్మవారిని మాజీ మంత్రినిరంజన్ రెడ్డి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయములో జరుగుతున్నహెూమం,పూర్ణాహుతి యందు పాల్గొన్నారు, ఆలయ చైర్మన్ కొంకల.నాగేశ్వర్ రెడ్డి, ఈవో పురేందర్ ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అర్చకులు అర్చకులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశములో ఉన్న అష్ట శక్తిపీఠాలలో జోగులాంబ అమ్మవారు అత్యంత మహిమాన్విత శక్తివంతమైన దేవత అని ప్రపంచ భక్తులు ఎక్కువగా వచ్చే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. జోగులాంబ దేవాలయం అభివృద్ధి కోసం ఆనాటి సి.ఎం.కె.సి.ఆర్ ప్రత్యేక చొరువ చూపారని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట సుల్తానపూర్.మధుసూదన్ రెడ్డి,మోహన్ రెడ్డి సింగిల్ విండో ఛైర్మెన్,జయరాములు మాజీ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్ధులకు స్నాక్స్ పంపిణీ

**కేసముద్రం, జనవరి 29,(నీలగిరి ఎక్స్ ప్రెస్):** 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సందర్భంగా స్నాక్స్ కొరకు జడ్.పి.హెచ్.ఎస్ కోమటిపల్లి పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు రంగయ్య కుమార్తె డా.సట్ల సౌమ్యచందర్ తమవంతు సహాయంగా 2,000 రూపాయలు సహాయం అందించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు పల్లిపట్టి వంటి స్నాక్స్ అందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రంగయ్య, రాజయ్య, నరేందర్ ,దయాకర్, బలరాం, పి ఈ టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# గుర్తు తెలియని శవం లభ్యం



**షాద్ నగర్, జనవరి 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** మంగళవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు ఎన్.హెచ్ 44 పక్కన గల బుచిగూడ సర్వీస్ రోడ్డు దగ్గర గల కాలువలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైంది. వయసు సుమారు 40-45 సంవత్సరాలు ఉండి, అతని శరీరంపై పెసరుకలరు టీషర్ట్ మరియు నీలిరంగు నైట్ పాయింట్ ధరించి ఉన్నాడు. అతని ఎత్తు సుమారు 5'5". అట్టి గుర్తు తెలియని వ్యక్తి సుమారు మూడు రోజుల క్రితం గుంతలో ప్రమాదవశత్తు పడి చనిపోయినట్లు అనుమానిస్తున్నారు. ఈ విషయమును తెలిసినవారు షాద్నగర్ పోలీసులకు తెలియపరచగలరు అని పోలీసులు కోరారు.

పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్లు: 8712663329 అనంత రాములు ఏఎస్ఐ: 9849162456



మొగలిగిద్ద గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా స్థలాన్ని పరిశీలిస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

నీలగిరి ఎక్స్‌ప్రెస్

గురువారం 30 ,జనవరి 2025




# సైఫ్ కొడుకు తో హీరోయిన్‌గా శ్రీలీల రోమాన్స్..?

బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహార్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# తండేల్ అంచనాలకు చేరుకుంటుందా..?

సాయి పల్లవి కుర్రకారులో ఈ పేరుకు ఉన్న క్రేజ్, పాపులారిటీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'ఫిదా' చిత్రంతో నాయికగా పరిచయమైన ఈ అందాల తార తొలిచిత్రంతోనే యువ ప్రేక్షకులను ఆకట్టుకుంది. భానుమతి ఒక్కటే పీస్, హైబ్రీడ్ పిల్ల అంటూ తొలిచిత్రంలో సందడి చేసిన సాయి పల్లవి.. మొదటి సినిమాతోనే వచ్చిన క్రేజ్‌ను ఎప్పుడూ క్యాష్ చేసుకోవాలనుకోలేదు. సినిమాల విషయంలో చాలా సెలెక్టివ్‌గా తన మనసుకు నచ్చిన కథలనే చేసుకుంటూ వెళుతుంది. అందుకే ఈ కథానాయికకు తెలుగు నాట కూడా ఇంత క్రేజ్, నానితో నటించిన ఏమ్‌సీఏ, ఇటీవల వచ్చిన 'అమరన్' చిత్ర విజయాల్లో సాయి పల్లవి మ్యాజిక్ వర్కవుట్ అయ్యిందనే చెప్పాలి. ముఖ్యంగా 'అమరన్' చిత్రానికి ఎటువంటి పబ్లిసిటి లేకపోయినా, కేవలం సాయి పల్లవి క్రేజ్‌తోనే ఆ చిత్రం తమిళంలో కంటే తెలుగులోనే ఎక్కువ వసూళ్లను సాధించింది. ఇక తాజాగా ఈ క్రేజీ నాయిక నటిస్తున్న చిత్రం 'తండేల్'. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకుడు. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఈ రోజు బజ్ రావడానికి సాయి పల్లవి కూడా ఓ ముఖ్య కారణం. తెలుగులో ఆమెకున్న క్రేజ్ ఖచ్చితంగా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధించడానికి ఉపయోగపడుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. మంగళవారం విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌లో నాగచైతన్య, సాయి పల్లవి మధ్య కెమిస్ట్రీ కూడా చూడ ముచ్చటగా ఉంది. ట్రైలర్ కూడా ఆసక్తికరంగా ఉంది. ఇక సాయి పల్లవి మ్యాజిక్ ఈ చిత్రానికి ఎలాగు ఉంది. కాబట్టి తప్పకుండా ఈ చిత్రం మంచి ప్రారంభ వసూళ్లు సాధిస్తుందని, సాయి పల్లవి ఛరిష్మా, మ్యాజిక్ ఈ చిత్రానికి ప్లస్ అవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.



# వయస్సు సమస్యే కాదు

## -ప్రగ్యా జైస్వాల్

మిర్చి లాంటి కుర్రాడు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది జబల్ పూర్ సుందరి ప్రగ్యా జైస్వాల్. ఆ తర్వాత వరుణ్ తేజ్‌తో నటించిన కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటించిన లెజెండ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇటీవలే మరోసారి బాలకృష్ణతో కలిసి డాకుమహారాజ్‌లో మెరిసింది ప్రగ్యా జైస్వాల్. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మంచి టాక్ తెచ్చుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సీనియర్ హీరో బాలకృష్ణతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం, నటీనటుల మధ్య ఏజ్ గ్యాప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది ప్రగ్యా జైస్వాల్. ఆయన ఒక లెజెండ్, బాలకృష్ణ పేరు చెప్పగానే నాకు పాజిటివిటీ అనే పదం గుర్తొస్తుంది. ఆయన దగ్గర నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. బాలకృష్ణ అందరినీ ఒకేలా గౌరవిస్తారు.. చాలా మంచి మనిషి. పాత్రకు తగ్గట్టుగా యాక్టర్లను సెలెక్ట్ చేస్తారు తప్ప వారి వయస్సును చూసి సినిమా అవకాశాలివ్వరంది. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా..? లేదా అనేదే ఆలోచిస్తాను. నా దృష్టిలో వయస్సు అనేది అసలు సమస్యే కాదు. అఖండలో మా ఇద్దరినీ స్క్రీన్‌పై చూసి షాకయ్యానంటూ చెప్పుకొచ్చింది. డాకు మహారాజ్ థియేటర్లలో విడుదలైనప్పటి నుంచి అంతా నన్ను డాకు మహారాణి అని పిలుస్తున్నారు. ఆ పాత్రకు ప్రేక్షకులు అంతలా కనెక్ట్ అయ్యారు. ఒక నటిగా ఇది నాకెంతో సంతృప్తినిచ్చే విషయమంది ప్రగ్యా జైస్వాల్. ఈ భామ బాలకృష్ణతో మరోసారి అఖండ 2 సినిమాలో కూడా నటిస్తోంది.

# 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది



15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.